క్లుప్తంగా

విద్యార్థుల ఉపాధికి నైపుణ్య శిక్షణ



ఒప్పందం కుదుర్చుకున్న ప్రిన్సిపాల్

కోరుట్ల: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉపాధి అవకాశాల కోసం నైపుణ్య శిక్షణ అందించాల నేదే లక్ష్యమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వాసవి అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని శామీర్‌పేట్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌తో శుక్ర వారం కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవ గాహన ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. దీనిలో భాగంగా మూడేళ్ల పాటు విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై నైపుణ్య శిక్ష ణను ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఐపీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మూర్తి, శ్రీకాంత్, లక్ష్మీకుమారి, రాము, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బుర్ర నరేశ్ పాల్గొన్నారు.

పోలీసుల శ్రమదానం



పరిసరాలు శుభ్రం చేస్తున్న పోలీసులు, సిబ్బంది

సారంగాపూర్: నిత్యం కేసులతో బిజీగా పోలీసులు శుక్రవారం తమ పోలీస్‌స్టేషన్‌లో శ్రమదానం చేశారు. ఎస్సై తిరుపతి ఆధ్వర్యం లో పోలీసులు సారంగాపూర్ పోలీస్‌స్టేషన్‌తో పాటు, పరిసరాలను పూర్తిగా శుభ్రం చేశారు. పరిసరాల్లో పెద్ద ఎత్తున గడ్డి, పిచ్చిమొక్కలు, చెట్లు పేరుకుపోవడంతో వాటిని తొలగించి శుభ్రం చేశారు. దాదాపు 5 గంటల పాటు శ్రమ దానం నిర్వహించారు.

నైట్ హాల్ట్ బస్సు పునరుద్ధరించాలని వినతి



డీఎంకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వెల్గటూర్: నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరిం చాలని వెల్గటూర్ సర్పంచ్ మేరుగు మురళిగౌడ్ ఆధ్వర్యంలో వెల్గటూర్ కాంగ్రెస్ నాయకులు జగిత్యాల ఆర్‌టీసీ డిపో మేనేజర్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. గతంలో మండల కేంద్రానికి నైట్‌హాల్ట్ బస్సు నడిచేదని, కరోనా అనంతరం బస్సు నిలిపివేశారని పేర్కొన్నారు. దీంతో వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రా నికి వెళ్లేవారు, ఆస్పత్రులకు వెళ్లేవారు, ఉద్యోగ రీత్యా వెళ్లేవారు, కళాశాల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే బస్సు పునరుద్ధరిం చాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగ్ర శ్రీకాంత్‌రావు, ఉప సర్పంచ్ సందీప్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్య క్షుడు బందెల ఉదయ్, సంతోష్, అజయ్ పాల్గొన్నారు.

పేదల కోసమే ఉచిత వైద్య శిబిరాలు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మెట్‌పల్లి: పేదల కోసమే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దొంతుల అంజనేయులు అన్నారు. పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంపులో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు వంద మం దికి పరీక్షలు జరిపి, వీరిలో 30 మందిని ఆపరే షన్ల కోసం రేకుర్తి కంటి ఆస్పత్రికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సభ్యులు ఇల్లెందుల శ్రీధర్, వడ్డెపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్‌రావు, నర్సింగ రావు, గంగాధర్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

'భౌతికంగా హాజరు కావాల్సిన అవసరం లేదు'

జగిత్యాల: న్యాయపరమైన విచారణలో తప్ప ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు భౌతికంగా కోర్టులకు హాజరు కావాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని సీనియర్ సిటి జన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగు లను కోర్టులకు పిలిపించడం, వస్త్రాధారణపై వ్యాఖ్యలు చేయడంపై సుప్రీంకోర్టు కీలక మార్గ దర్శకాలు జారీ చేసిందన్నారు. అధికారులను కించపరిచేలా మాట్లాడటం, వారి వేషధార ణపై వ్యాఖ్యలు చేసే విషయంలో జాగ్రత్తగా ఉండాలని కింది కోర్టులను హెచ్చరించిందని తెలిపారు. మార్గదర్శకాలు పాటించేలా చూడా లని ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

కేజ్‌వీల్స్‌తో రోడ్లు ధ్వంసం

- ప్రజాధనం వృథా
- పట్టించుకోని అధికారులు
- వాహనదారులకు తప్పని తిప్పలు



రహదారిపై వెళ్తున్న కేజ్‌వీల్స్ ట్రాక్టర్(ఫైల్)

మల్లాపూర్: గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ఎన్ని వందల కోట్లు వెచ్చిస్తోంది. కానీ రెండేళ్లు గడవకముందే రహ దారులు పాడవుతున్నాయి. గ్రామాల్లో రోడ్లపై విచ్చలవిడిగా కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు యథేచ్ఛగా తిరుగుతుండడంతో రోడ్లు ధ్వంసమై మున్నాళ్ల ముచ్చటగానే మిగులుతున్నాయి. ఫలితంగా ఆ రోడ్లపై ప్రయాణించే వాహనదారులకు ఇబ్బంది లు పడుతున్నారు. ముఖ్యంగా పంటల సాగు సీజన్లలో కేజ్‌వీల్స్ ట్రాక్టర్లను రోడ్లపై నడుపుతుం డడంతో ఆ రహదారులు కొన్ని నెలలకే గుంతలు పడుతున్నాయి.

కంకర తేలి ప్రయాణికుల ఇబ్బందులు

మండలంలోని పలు మార్గాల్లో నిర్మల్–జగిత్యాల 61 వ నంబర్ జాతీయ రహదారితో పాటు డబుల్‌రోడ్లు, లింక్‌రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం సుమారు వందల కోట్ల నిధులను మంజూరు చేసింది. కొన్ని మార్గాల్లో పనులు పూర్తవగా, మరికొన్ని మార్గాల్లో డబుల్‌రోడ్లు, లింక్‌రోడ్లు పనులు జరుగుతున్నాయి. ఈ రహదారులపైనే కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు విచ్చలవిడిగా తిరుగుతుండడం తో రోడ్ల మధ్య పగుళ్లు ఏర్పడి దెబ్బతిన్నాయి. కొన్ని మార్గాల్లో రోడ్లు ధ్వంసమై కంకర తేలి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పొలాల్లో తిరగాల్సిన కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు రోడ్లపైకి రావడంతో గీతలు పడి ద్విచక్రవాహనదారులు తరచుగా ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్లపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు నడుపుతుండడంతో 15 ఏళ్ల పాటు మన్నిక ఉండాల్సిన రహదారులు కేవ లం ఒకటి, రెండేళ్లకే ధ్వంసమై గుంతలు, పగుళ్లు, గీతలు పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇంత జరుగుతున్న ఎన్ హెచ్, ఆర్‌అండ్‌బీ, పోలీసులు, రెవెన్యూ అధికారు లు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోప ణలున్నాయి.

కనిపించని చర్యలు..

కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్డెక్కితే... నేషనల్ హైవే, ఆర్‌అండ్‌బీ, రెవెన్యూ, పోలీస్ అధికారులు సదరు ట్రాక్టర్ యజమానులపై చర్యలు తీసుకోవాలి. కానీ ఇంతవరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదు. దీంతో అధికారుల నిర్లక్ష్యాన్ని అవకాశంగా తీసుకుంటున్న ట్రాక్టర్ల యజయాను లు యథేచ్ఛగా కేజ్‌వీల్స్‌తో రోడ్లనే దున్నేస్తు న్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని వాహ నదారులు కోరుతున్నారు.

రోడ్లను కాపాడుకోవాలి



ప్రజల సౌకర్యార్థం ప్రభు త్వం కోట్లాది రూపాయలతో నిర్మించే రహదారులపై కేజ్ వీల్స్ ట్రాక్టర్లను నడపటంతో దెబ్బతిని ధ్వంసం అవు తాయి. రహదారులను కాపా డుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిదే.

– భూక్య గోవింద్‌నాయక్, సర్పంచ్, సిరిపూర్

రోడ్లపై నడపొద్దు



రోడ్లపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్లను నడిపితే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటాం. కేజ్‌వీల్స్‌కు పట్టీలు వేసుకుని ఉపయోగించుకోవాలి. కేజ్ వీల్స్ ట్రాక్టర్లను రోడ్లపైకి నడ పొద్దని గ్రామాల్లో ప్రచారం చేయిస్తా.

– నవీన్‌కుమార్, ఎస్సై, మల్లాపూర్

చర్యలు తీసుకుంటాం



కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లను తారు రోడ్లపై నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. బీటీ రోడ్లపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్‌తో నడుపుతూ కనిపిస్తే ట్రాక్టర్‌ను సీజ్ చేయడంతో పాటు జరిమా నా విధిస్తాం. రహదారి భద్రతకు అందరూ సహ కరించాలి.

– వీర్‌సింగ్, తహసీల్దార్, మల్లాపూర్

ఆరు గ్యారంటీల అమలుకే 'ప్రజాపాలన'



మల్లాపూర్: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



కోరుట్లరూరల్: దరఖాస్తులు పరిశీలిస్తున్న ఆర్డీవో

మల్లాపూర్: ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకే ప్రభుత్వం 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని నిర్వహి స్తోందని పీసీసీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మల్లాపూర్ మండలంలోని పాతదాంరాజుపల్లి, సంగెం–శ్రీరాంపూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్భం చి లబ్ధిదారుల నుంచి అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథ కాలను అందించేందుకే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తహసీల్దార్ వీర్‌సిం గ్, ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఎంపీవో జగదీశ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరరించారు. కార్య క్రమంలో తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఎంపీవో జగదీశ్ సర్పంచులు, ఎంపీ టీసీలు, అధికారులు పాల్గొన్నారు.

కోరుట్లరూరల్: ప్రజాపాలనలో దరఖాస్తు దారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. మండలంలోని సంగెం, గుమ్లా పూర్ గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమా న్ని ఆర్డీవో పర్యవేక్షించారు. కార్యక్రమంలో వైస్ ఎం పీపీ చీటి స్వరూపారాణి, సర్పంచులు,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలం రాజారాం తండాలో శుక్ర వారం నిర్వహించిన ప్రజా పాలనలో 100 దరఖాస్తు లు వచ్చినట్లు ఎంపీడీవో జనార్దన్ తెలిపారు.

పెగడపల్లి:మండలంలో నిర్వహించిన ప్రజాపాల నకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఏడుమోటలప ల్లి, దీకొండ, బతికపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి 2101 మంది నుంచి అధికారులు అర్జీలు స్వీకరించారు. సర్పంచు లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్‌లో..

గొల్లపల్లి: మండలంలోని అబ్బాపూర్‌లో ప్రజాపా లన దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచ్ పురంశెట్టి వెంకటపద్మ, తహసీల్దార్ ఆరీఫోద్దీన్, వెంకటేశం పాల్గొన్నారు.

ఘనంగా జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



పెగడపల్లిలో కేక్ చేస్తున్న నాయకులు



చల్‌గల్‌లో బహుమతులు ప్రదానం చేస్తున్న రాజేందర్

జగిత్యాలరూరల్: జగిత్యాల మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు మండ లంలోని పొరండ్ల, కన్నాపూర్, సోమన్‌పల్లి, లక్ష్మీపూ ర్, తిప్పన్నపేట, మోరపల్లి, కల్లెడ, తాటిపల్లి గ్రామా ల్లో కేకులు కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పొగల్ల సంధ్యారాణి, మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు జున్ను రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. చల్‌గల్ గ్రామంలో మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు జున్ను రాజేందర్ ఆధ్వర్యం లో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

పెగడపల్లి: ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యా లయం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

మెట్‌పల్లిరూరల్: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్‌నాయకుడు జువ్వాడి కృష్ణారావు,మహేందర్‌రెడ్డి, వేంపేట ఉపస ర్పంచ్ ప్రవీణ్, రాజారెడ్డి నాయకులు ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాం క్షలు తెలిపారు.

రాయికల్: పట్టణంతో పాటు, మండలంలోని 32 గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయి కల్ పట్టణంతో పాటు, ఆయా గ్రామాల్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాయికల్‌లో పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేశ్, నియోజకవర్గ యూత్ కన్వీనర్ కొయ్యడి మహిపాల్ రెడ్డి, ఎద్దండి దివాకర్, పట్టణమహిళ అధ్యక్షురాలు మమత, పట్టణ యూత్ అధ్యక్షుడు బత్తిని నాగ రాజు, నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని

బుగ్గారం: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదినం పురస్కరిం చుకుని బుగ్గారం మండలంలోని గోపులాపూర్ లో ప్రత్యేక రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.కార్యక్ర మంలో మండల శాఖ వేముల సుభాష్ పాల్గొన్నారు.

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండ లాల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు, నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలు దుబ్బరాజన్న ఆలయం, బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం, సారంగాపూర్ శ్రీసీతారామాలయం, కొల్వాయి శ్రీరామాలయంలో పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో నాయ కులు పాల్గొన్నారు.



రాయికల్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్సీని కలిసిన మున్సిపల్ సిబ్బంది

జగిత్యాల: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జన్మదినం సందర్భం గా మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు ఆధ్వర్యంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భ ంగా మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో డీఈ రాజేశ్వ ర్, మెప్మా ఏవో శ్రీనివాస్, ఏడీ నరేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శ్రీరాములవారి అక్షింతలు అందజేత

జగిత్యాల: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గడపగడపకు అయోధ్య రామయ్య అక్షింతలు శుక్రవారం ఎమ్మెల్యే సం జయ్‌కుమార్ ఇంట్లో అందజేశారు. ఎమ్మెల్యే సతీమణి రాధిక అక్షింతలు స్వీకరించారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు కవితా సంపుటి అందజేత

ఇబ్రహీంపట్నం: మెట్‌పల్లి డిగ్రీ కళాశాలలో అర్థశా స్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కె. వెంక య్యకు శుక్రవారం ఇబ్రహీంపట్నంకు చెందిన ప్రముఖ రచయిత, సంస్కృత పండితులు, తెలుగు ఉపన్యాసకులు అల్లాడి సత్యనారాయణ రచించిన అయ్యప్ప స్వామికి సంబంధించిన శాస్త్ర శతకం అన్న పద్య కవితా సంపుటిని అందచేశారు. కార్యక్ర మంలో వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవికు మార్ గౌడ్, ఉపన్యాసకులు మహేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సన్మానం

మల్లాపూర్: వీవీరావుపేట జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం బాలకృష్ణ సేవలు మరువ లేనివని ఎస్సై నవీన్‌కుమార్, సర్పంచ్‌లు జోగుల మమత, బిట్ల సరోజన అన్నారు. మండలంలోని వీవీరావుపేట జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం హెచ్ ఎం బాలకృష్ణను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు తోట సుజాత, గుగ్లావత్ భూమి, మాజీ ఎంపీటీసీ బిట్ల నరేశ్, నాయకులు మచ్చర్ల దశరెడ్డి, పోతు గోపి, కృష్ణరెడ్డి, రఘు, మహేందర్, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

కరసేవకుడికి..

గొల్లపల్లి: 30 ఏళ్ల క్రితం అయోధ్య రామాలయం కూల్చివేతలో భాగంగా పోరాటం చేసిన కరసేవకులైన గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు గ్రామా నికి చెందిన ఎల్లంకి రమేశ్‌ను గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. రామమం దిరం పునః నిర్మాణం పురస్కరించుకుని ఎల్లంకి రమేశ్ దంపతులను ఘనంగా సన్మానించారు.

డివైడర్లను వెంటనే తొలగించండి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



డివైడర్లను పరిశీలిస్తున్న విప్ అడ్లూరి, అధికారులు

ధర్మపురి: ప్రమాదాలకు కారణమవుతున్న డివైడ ర్లను వెంటనే తొలగించాలని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం, వివే కానందా విగ్రహం వద్ద జాతీయ రహదారిపై నిర్మిం చిన డివైడర్లను శుక్రవారం ఆర్‌అండ్‌బీ, పంచాయ తీరాజ్, మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా విప్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయంలో అధికారుల పర్యవేక్షణ లేకుండా ఇష్టానుసారంగా డివైడర్లు నిర్మించారని దీంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా యని అన్నారు. డివైడర్లను తొలగించాలని సూచిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేశ్, పంచాయతీ, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

'ఉన్నతి, లక్ష్య' మంచి ఫలితాలు ఇస్తాయి



సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

మల్లాపూర్: ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని మండల నోడల్ అధికారి కేతిరి దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాఘ వపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్ర వారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశం లో పాల్గొని మాట్లాడారు. పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత కోసం చేపడుతున్న లక్ష్య కార్యక్రమా న్ని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి వారి ప్రోత్సాహాన్ని పొందాలన్నారు. ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు నూతన విధానాలతో శిక్షణలిస్తూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు అభ్యాస దీపి కలు కూడా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోంద న్నారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్ పురుషోత్తం, సీఆర్పీ దేవరెడ్డితో పాటు మండలాలకు చెందిన ఇం గ్లిష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య రాముని అక్షింతలు



కోరుట్లలో రాముని అక్షింతల ఊరేగింపు

కోరుట్ల: పట్టణంలోని 29వ వార్డులో అయోధ్య శ్రీరాముని అక్షింతలను శుక్రవారం గడప గడపకూ పంపిణీ చేశారు. మొదట మహదేవ స్వామి ఆలయ కమాన్ వద్ద పూజలు నిర్వహించిన అనంతరం ఇం టింటికీ అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ యాటం పద్మ, తోట రాజేష్, గుర్రాల ప్రవీణ్, బండి మహదేవ్, కట్కం రాజేంద్రప్రసాద్, నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు: కొడిమ్యాల మండల కేంద్రంలో అయోధ్య శ్రీరాముని చిత్రపటం అక్షింతలు శుక్ర వారం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు

రాయికల్: మండలంలోని మైతాపూర్‌లో కుల సం ఘాల సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం అయోధ్య లోని శ్రీరాముని అక్షింతలు ఇంటింటా పంపిణీ చేశారు. కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

డాక్టర్లకు సన్మానం

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్‌లో శుక్ర వారం ఎంబీబీఎస్ పూర్తి చేసి ప్రభుత్వ డాక్టర్‌గా వైద్య వృత్తిలో సేవలందిస్తున్న అందె ఉదయ్‌తో పాటు పీజీలో నియోజకవర్గంలోనే ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన ఆడేపు శృతిని మార్కండేయ సేవాసమితి ఆధ్వర్యంలో పద్మశాలీలు ఘనంగా సన్మానించారు. అనంతరం పద్మశాలి అభివృద్ధికి కృ షి చేస్తున్న చెన్న నర్సయ్యను కూడా సన్మానించారు. కార్యక్రమంలో మార్కండేయ సేవసమితి అధ్య క్షుడు వీరబత్తిని శ్రీనివాస్, సభ్యులు దువ్వ నవీన్, బండి రవీందర్, అందె సత్యం పాల్గొన్నారు.

సాయిబాబాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

కోరుట్ల: పట్టణ శివారులోని సాయిబాబా ఆలయం లో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు–సరోజన దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు విద్యాసాగర్ రావు దంపతులకు స్వామి వారి ప్రసాదం, శేష వస్త్రాలు అందించి సన్మానించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్ గ్రామానికి చెందిన ఇమ్మడి మహేశ్ ఇటీ వల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, బాధిత కుటుంబానికి గ్రామస్తులు మానవతా దృక్పథంతో రూ.1.06 లక్షలు సేకరించి పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేశారు. అలాగే కల్లెడ గ్రామానికి చెందిన మహేశ్ మిత్రులు రూ.లక్ష పోస్టాఫీస్‌లో డిపాజిట్‌చేశారు. ఈ డిపాజిట్ బాండ్‌లను సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఉపస ర్పంచ్ రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

కొండగట్టు: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ హుండీ లను శుక్రవారం ఆలయ ఈవో మారుతి సమక్షంలో లెక్కించారు. 5 నెలలకు గాను రూ.3,21,398 ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో కరీంనగర్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ చైర్మన్ సత్యానారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మల్యాల: మండలంలోని పురగిరి క్షత్రియ కుల సం ఘం 2024 సంవత్సరం క్యాలెండర్‌ను సీఐ బిల్లా కోటేశ్వర్, ఎస్సైలు కుమారస్వామి, సతీశ్, మండల పురగిరి క్షత్రియ సంఘం నాయకులతో కలిసి శుక్ర వారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నల్లపు మల్లేశం, పోతరాజు శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఇసుక వాహనాలు పట్టివేత

మెట్‌పల్లి: కోరుట్ల మండలం నాగులపేట నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, ఒక టిప్పర్‌ను పట్టణంలో పట్టుకున్నట్లు ఎస్సై చిరం జీవి శుక్రవారం తెలిపారు. అనంతరం వాటిని స్టేషన్‌కు తరలించి యాజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

మేడిపల్లి: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు మేడిపల్లి ఎస్సై శ్యాంరాజ్ తెలిపారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవ హరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

టిప్పర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

జగిత్యాలటౌన్: జగిత్యాల జిల్లా ఇసుక టిప్పర్ యజమానుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ను శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెర్లకోల వేణుగోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లైశెట్టి శేఖర్, ఉపాధ్యక్షులుగా అన్నమనేని సతీశ్‌రావు, సంపంగి సతీశ్, సమిండ్ల చిరంజీవి, కార్యదర్శులుగా దమ్మని సాహిత్, సంపంగి రవి, కోశాధికారిగా కందుల జితేందర్‌రెడ్డి, ముఖ్య సలహాదారులుగా బక్కశెట్టి జగన్, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

8 న దుబ్బరాజన్న జాతరకు వేలం

సారంగాపూర్: దుబ్బరాజన్న జాతర బ్రహ్మోత్స వాలకు ఆలయంలో వివిధ అమ్మకాల కోసం ఈ నెల 8న టెంటర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో అనూష తెలిపారు. వచ్చే మహాశివరాత్రి సందర్భం గా 5 రోజుల పాటు జరిగే జాతర బ్రహ్మోత్స వాలకు, ఏడాది పొడవున వచ్చే భక్తులకు ఆలయం లో వివిధ సేవలు, కొబ్బరికాయలు, బెల్లం, పూజాసామగ్రి అమ్ముకునే హక్కు, తలనీలాలు పోగు చేసుకునే హక్కు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకోవడం, పూలు, పూల దండలు, పండ్లు అమ్ము కునే హక్కు, ఇతర వాటి కోసం టెండర్లు నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు వస్తు వుల విలువ ఆధారంగా రూ. 5 వేల నుంచి రూ. 2 లక్షల వరకు డిపాజిట్లు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలని వినతి

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండ లాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే చెల్లించాలని నిర్వాహకు లు శుక్రవారం ఎంఈవో వాసం భీమయ్యకు విన తిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు ముత్యాల గౌరవ్వ, సారంగాపూ ర్, బీర్‌పూర్ మండల శాఖల అధ్యక్షులు బింగి నర్సవ్వ, కాశ్లల లచ్చన్న, పద్మ పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడిగా మధుసూదన్

గొల్లపల్లి: అంబేడ్కర్ యువజన సంఘం గొల్లపల్లి పట్టణ అధ్యక్షుడిగా మధుసూదన్ నియమితుల య్యారు. అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్య క్షుడు అవిలయ్య ఆదేశాల మేరకు పట్టణ నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శి నర్సాపురం రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు.